


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 267 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 6 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :267 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 6 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



# ఎండను లెక్కచేయకుండా..

# విశాఖ రోడ్లపై సీఎం చంద్రబాబు సైకిల్ సవారీ

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైకిల్ తొక్కిన సీఎం చంద్రబాబు
- విశాఖ ఏయూ గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ వరకు సాగిన ర్యాలీ
- 5.5 కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాల్లో పూర్తి చేసిన ముఖ్యమంత్రి
- సీఎంతో పాటు పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు

పెన్ పవర్ డెస్క్:ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో సైకిల్ సవారీ చేశారు. నగరంలోని ఆంధ్ర యూనివర్సిటీ (ఏయూ) గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ హోటల్ వరకు జరిగిన ఈ ర్యాలీలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 5.5 కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాల 18 సెకండ్లలో పూర్తి చేశారు. ఈ సైకిల్ యాత్ర ఏయూ గ్రౌండ్స్‌లో ప్రారంభమై త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, పోలమాంబ గుడి, వాల్తేరు, బీచ్ రోడ్ మీదుగా నోవాటెల్ హోటల్ వద్ద ముగిసింది. ర్యాలీ సమయంలో ఎండ తీవ్రంగా ఉన్నప్పటికీ, చంద్రబాబు ఏమాత్రం అలసట లేకుండా సైకిల్ తొక్కుతూ ముందుకు సాగారు. దారిపొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ ఆయన తన ప్రయాణాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని సైకిల్ తొక్కారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీని నిర్వహించారు.

## ఏపీలో చిన్న న్యూక్లియర్ రియాక్టర్లు...

### రష్యా దిగ్గజం రోసాటమ్‌కు లోకేష్ ప్రతిపాదన

- రష్యా పర్యటనలో ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ చర్చలు
- అణు విద్యుత్, డీశాలినేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు రోసాటమ్‌కు ప్రతిపాదనలు
- అల్యూమినియం ప్లాంట్లు, రిఫైనరీల ఏర్పాటుకు రుసాల్ సంస్థకు ఆహ్వానం
- ఆర్కిటిక్ సముద్ర మార్గం ద్వారా ఏపీకి వాణిజ్య అవకాశాలపై సదస్సులో ప్రసంగం
- లోకేష్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చిన రష్యా కంపెనీలు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ రష్యా పర్యటనలో కీలక అడుగులు వేస్తున్నారు. తన పర్యటనలో నాలుగో రోజు, ఆయన సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ప్రపంచ ప్రఖ్యాత అణుశక్తి దిగ్గజం రోసాటమ్ , అల్యూమినియం

- మిగతా 2లో



## డీఎస్సీపై ప్రభుత్వం ఫుల్ క్లారిటీ..

## హారిజాంటల్ రిజర్వేషన్‌పై సుదీర్ఘ వివరణ

- డీఎస్సీ నియామకాల్లో హారిజాంటల్ రిజర్వేషన్ పై ప్రభుత్వ సమగ్ర వివరణ
- జీవో 77 ప్రకారమే పోస్టుల భర్తీ, సుప్రీంకోర్టు ఆదేశాల అమలు అని వెల్లడి
- వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ల మధ్య తేడాను ఉదాహరణలతో స్పష్టం చేసిన అధికారులు
- స్పోర్ట్స్ కోటా, దివ్యాంగుల కోటా ఎంపికలు నిబంధనల ప్రకారమే జరిగాయని వెల్లడి
- కాల్ లెటర్ వస్తే ఉద్యోగం వచ్చినట్లు కాదు, అది కేవలం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసమేనని స్పష్టీకరణ

2లో



జనసేన పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా

## లింగమనేని రమేష్...

- జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేష్
- అధికారికంగా ఖరారు చేసిన పవన్ కల్యాణ్
- శనివారం మధ్యాహ్నం నామినేషన్ దాఖలు చేయనున్న రమేష్
- కష్టకాలంలో నిలిచినందుకే పదవి అన్న జనసేన
- 2015 నుంచి పవన్ వెన్నంటి ఉన్న లింగమనేని రమేష్

- మిగతా 2లో

## ఆంధ్రా రొయ్య.. ప్రపంచస్థాయికి వెళ్లాలి: విశాఖ ఆక్వా సదస్సులో చంద్రబాబు



- బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు వెల్లడి
- అమరావతి నుంచి నెల్లూరు వరకు ఆక్వా కారిడార్ అభివృద్ధికి ప్రణాళిక
- భారత సముద్ర ఆహార ఎగుమతుల్లో ఏపీ వాటా 38 శాతం అని వెల్లడి
- ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్రానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ
- 'ఆంధ్రా ష్రింప్.. ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్ స్థాపించాలని పిలుపు

- మిగతా 2లో

పెన్ పవర్ డెస్క్:భవిష్యత్ అంతా బ్లూ ఎకానమీదేనని, భారతదేశ బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో ఆక్వా రంగం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన సీ-ఫుడ్ ఎగుమతుల జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆక్వా రంగ అభివృద్ధికి తన



కేరళను ముంచెత్తుతున్న

## భారీ వర్షాలు..

## ఐఎండీ హెచ్చరిక

- కేరళలో తీవ్రరూపం దాల్చిన నైరుతి రుతుపవనాలు
- ఐదు ఉత్తర జిల్లాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ
- శనివారం అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక
- పలుచోట్ల ఈదురు గాలులకు నేలకూలిన చెట్లు
- కొండ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

- మిగతా 2లో

భారత్‌తో కలిసి ఎస్‌యూ-57 ఫైటర్ జెట్

## రూపొందించడానికి సిద్ధం



- ఎస్‌యూ-57 యుద్ధ విమానాలను సంయుక్తంగా అభివృద్ధి చేద్దామన్న పుతిన్
- టెక్నాలజీ బదిలీపై ఎలాంటి ఆంక్షలు ఉండవని స్పష్టం
- స్వదేశీ AMCA ప్రాజెక్టు ఆలస్యం నేపథ్యంలో రష్యా ప్రతిపాదన
- గతంలో అధిక వ్యయంతో నిలిచిపోయిన ఫైటర్ జెట్ ఒప్పందానికి మళ్లీ తెర
- ప్రస్తుతానికి ఇదే అత్యుత్తమ యుద్ధ విమానమని పుతిన్ వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:భారత్‌తో రక్షణ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక ప్రతిపాదన చేశారు. ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ అయిన 'సుఖోయ్-57'ను భారత్‌తో కలిసి ఉమ్మడిగా అభివృద్ధి చేసేందుకు, ఉత్పత్తి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఈ యుద్ధ విమానానికి

- మిగతా 2లో

మంత్రులకు శాఖల కేటాయింపు

## నా చేతుల్లో లేదు



- కర్ణాటకలో కొత్త ప్రభుత్వంలో మొదలైన విభేదాలు
- మంత్రి పదవికి రాజీనామా చేసిన సీనియర్ నేత రామలింగారెడ్డి
- బెంగళూరు అభివృద్ధి శాఖ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తి
- ఇది అధిష్ఠానం నిర్ణయమని స్పష్టం చేసిన సీఎం డీకే శివకుమార్
- రామలింగారెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని వెల్లడి

- మిగతా 2లో



## యుద్ధానికి ముగింపు పలుకుదాం..

## పుతిన్‌కు జెలెన్‌స్కీ బహిరంగ లేఖ

- యుద్ధాన్ని ముగించేందుకు నేరుగా చర్చలు జరపాలని ప్రతిపాదన
- లేఖను పుతిన్ చదివారని వెల్లడించిన క్రెమ్లిన్ ప్రతినిధి పెస్కోవ్
- చర్చలకు తాము సిద్ధంగానే ఉన్నామని రష్యా ప్రకటన
- స్విట్జర్లాండ్, టర్కీ వంటి దేశాల్లో భేటీకి జెలెన్‌స్కీ సూచన

పెన్ పవర్ డెస్క్:ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ముగింపు పలికే దిశగా అనూహ్య పరి ణామం చోటుచేసుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో నేరుగా చర్చలు జరిపేందుకు సిద్ధమని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ

- మిగతా 2లో



## తమిళనాడులో బీజేపీకి దెబ్బ మీద దెబ్బ..

### అన్నామలై కోసం వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ రాజీనామా

పెన్ పవర్ డెస్క్:తమిళనాడులో భారతీయ జనతా పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఆ పార్టీ మాజీ అధ్యక్షుడు అన్నామలై రాజీనామా తర్వాత.. అదే బాటలో సీనియర్ లీడర్లు పార్టీని వీడుతున్నారు.

- మిగతా 2లో

## కామారెడ్డి జిల్లాలో విషాదం..

## నదిలో దిగి ముగ్గురి మృతి

- కామారెడ్డి జిల్లా మంజీరా నదిలో ఘోర ప్రమాదం
- స్నానానికి దిగి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి
- మృతులు అనిత (40), పావని (14), శివాని (13)గా గుర్తింపు
- ప్రమాదం నుంచి ఒకరిని సురక్షితంగా కాపాడిన స్థానికులు
- ఎల్లమ్మ గుడికి మొక్కులు తీర్చుకోవడానికి వెళ్లగా ఘటన

పెన్ పవర్ డెస్క్:కామారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచే సుకుంది. మంజీరా నదిలో స్నానానికి దిగి ఒకే కుటుంబానికి

- మిగతా 2లో



# కొత్తమ్మ తల్లి దేవస్థానానికి "దమరుకం" వితరణ



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 5 :** కోటబొమ్మాలి మండల కేంద్రం లోని ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే శ్రీ కొత్తమ్మ తల్లి దేవస్థానానికి స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో అధికారిగా పనిచేస్తున్న గుంటూరు కు చెందిన గార్లపాటి హేమ ఒక డమరుకాన్ని (బోగం బెల్) శుక్రవారం వితరణగా ఇచ్చారు. దాన్ని ఆలయ కార్యనిర్వాహక అధికారి వాకచర్ల రాధాకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమెతోపాటు ఆమె తండ్రి సతీష్ కుమార్, ఆమె కుటుంబ సభ్యులకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యం సీ.ఎం చంద్రబాబు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 05 :** రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆంధ్ర యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మొక్క నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత రోజురోజుకూ దెబ్బతింటోందని, విపరీతమైన ఎండలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్ర యూనివర్శిటీ క్యాంపస్‌లో 25 శాతం మాత్రమే గ్రీనరీ ఉందని, దానిని 50 శాతానికి పెంచేందుకు చర్యలు చేపట్టాలని యూనివర్శిటీ వీసీని ఆదేశించారు. ఏయూను నెట్ జీరో క్యాంపస్‌గా తీర్చిదిద్దాలని, ఖాళీ ప్రదేశాల్లో విస్తృతంగా చెట్లు నాటడంతో పాటు భవనాలపై సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేయాలని సూచించారు. క్యాంపస్‌ను బయోడైవర్సిటీ పార్కుగా అభివృ ద్ధి చేయడంతో పాటు వ్యర్థాల నిర్వహణ, బయోగ్యాస్ ఉత్పత్తి, నీటి పునర్వినియోగం వంటి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నా రు. పర్యావరణ విద్యకు సంబంధించి ఏయూ ను నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దాలని, ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాల సరసన నిలపాలని ఆకాంక్షించారు.

**కాలుష్య నియంత్రణకు ప్రత్యేక చర్యలు**

విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణ కోసం పోర్టు ప్రాంతం నుంచి అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపడతామని సీఎం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.5 కోట్ల సీడ్ బాల్స్ ద్వారా పచ్చద నాన్ని పెంపొందించేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని చెప్పారు. నగరంలో సైక్లింగ్, వాకింగ్‌కు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

**సైకిల్ ర్యాలీలో పాల్గొన్న సీఎం**

కార్యక్రమం అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ముఖ్యమంత్రి సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఆంధ్ర యూనివ ర్శిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్ నుంచి ప్రారంభ మైన ర్యాలీ 3 టౌన్ పోలీస్ స్టేషన్ జంక్షన్, పోలమాంబ ఆలయం, వుడా పార్క్, వైఎంసీఏ, బీచ్ రోడ్ మీదుగా నోవోటెల్ వరకు సాగింది. సుమారు 5.5 కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాల్లో పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# రింతాడలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

## గ్రామసభ నిర్వహించి పర్యావరణ పరిరక్షణపై అవగాహన



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూన్ 5:** మండలంలోని రింతాడ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభ ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ఎంపీడీవో బిహెచ్‌వీ రమణబాబు, పంచాయతీ ప్రత్యేక అధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ కళ్యాణ్‌బాబు హాజరై పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. పచ్చని వాతావరణం కోసం ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పేసా పంచాయతీ ఉపాధ్యక్షులు గబులంగి గణేష్, పంచాయతీ అభివృద్ధి అధికారి అరుణ్‌కుమార్, మాజీ వార్డు సభ్యులు, మాజీ ఉపసర్పంచ్ సోమేశ్‌కుమార్, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా రంగానికి ఆక్వా కారిడార్

# బ్లూ ఎకానమీతో రాష్ట్రాభివృద్ధి సీఎం చంద్రబాబు




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 5:** రాష్ట్రంలో ఆక్వా రంగం అభివృద్ధికి అవస రమైన సమగ్ర ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేసి, ఆంధ్రప్రదేశ్‌ను దేశ ఆక్వా హబ్‌గా తీర్చిదిద్దు తామని ముఖ్యమంత్రి తెలిపారు. విశాఖప ట్నంలో నిర్వహించిన సీ-ఫుడ్ ఎగుమతుల జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. అమరావతి, భీమవరం, కాకినాడ, విశాఖపట్నం, కృష్ణపట్నం, నెల్లూరు ప్రాంతాలను అనుసంధానిస్తూ ప్రత్యేక ఆక్వా కారిడార్‌ను అభివృద్ధి చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ కారిడార్‌లో పరిశోధనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, ఆధునిక సాంకేతిక తలను అందుబాటులోకి తీసుకువచ్చి ఆక్వా రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు.

మెగా సీ-ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులు కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో మెగా సీ-ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులను ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు. కేంద్ర మత్స్యశాఖ ప్రాంతీ య కార్యాలయానికి అవసరమైన భూమిని 15 రోజుల్లో కేటాయిస్తామని, నెల రోజుల్లో శంకు స్థాపన జరగాలని కేంద్రాన్ని కోరారు. అలాగే రూ.72 కోట్లతో కాకినాడ పోర్టు ఆధునీకరణ చేపడతామని కేంద్ర మంత్రి ప్రకటించడం సంతోషకరమన్నారు.

**ఏటా రూ.28 వేల కోట్ల సముద్ర ఆహార ఎగుమతులు**

రాష్ట్రం నుంచి ఏటా రూ.28 వేల కోట్లకు పైగా సముద్ర ఆహార ఎగుమతులు జరుగుతున్నా యని సీఎం పేర్కొన్నారు. దేశ చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ వాటా 28 శాతం, రొయ్యల ఉత్ప త్తిలో 66 శాతం, సముద్ర ఆహార ఎగుమతుల ఆదాయంలో 38 శాతం వాటా రాష్ట్రానిదేనని తెలిపారు. సీ-ఫుడ్ ఉత్పత్తిలో రాష్ట్రం కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు.

**బ్లూ ఎకానమీతో భవిష్యత్**

భవిష్యత్ ఆర్థికాభివృద్ధికి బ్లూ ఎకానమీ కీలకమని సీఎం పేర్కొన్నారు. "పాండ్ టు పోర్ట్, ఫార్మర్ టు గ్లోబల్ కన్స్యూమర్, బ్లూ ఎకానమీ టు వికసిత్ భారత్" అనే విధానంతో ముందుకు సాగాలని సూచించారు. ఆక్వా రంగంలో నాణ్య త, సుస్థిరత, ట్రేసబిలిటీ, ఇన్నోవేషన్, జీరో పొ ల్యూషన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చా రు.

**కొత్త మార్కెట్లలో భారత ఆక్వా ఉత్పత్తులు**

అంతర్జాతీయ సవాళ్లు ఉన్నప్పటికీ భారత ఆక్వా ఉత్పత్తులు కొత్త మార్కెట్లలో ప్రవేశిస్తు న్నాయని సీఎం తెలిపారు. ఆక్వా ఎగుమతులు పెరగడం ద్వారా మత్స్యకారుల ఆదాయం కూడా మెరుగుపడుతుందని చెప్పారు. మత్స్య కారులకు ఆధునిక సదుపాయాలతో కూడిన 200 మోడరన్ బోట్లను అందించే చర్యలు కొన సాగుతున్నాయని వెల్లడించారు.

**ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రశంసలు**

ప్రధాని నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని సీఎం అన్నారు. 21వ శతాబ్దం లో భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా నిలబె ట్టేందుకు మోదీ అద్భుతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. వికసిత్ భారత్ లక్ష్యాల సాధన లో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

**సర్కులర్ ఎకానమీతో ఆక్వా అనుసంధానం**

ఆక్వా రంగాన్ని సర్కులర్ ఎకానమీతో అనుసం ధానించే ప్రాజెక్టులకు కేంద్రం సహకరిస్తోందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా భారత ఆక్వా ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోందని, ప్రపంచంలోని ప్రతి కిచెన్‌లో భారత సముద్ర ఆహార ఉత్పత్తులు చేరేలా కేంద్రం ప్రణాళికలు రూపొందిస్తోందని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# సైకిల్ యాత్రతో పర్యావరణ పరిరక్షణకు గణబాబు వినూత్న సందేశం

- కాలుష్య నియంత్రణకు సైక్లింగ్, ఈవీ వాహనాలే పరిష్కారం
- కొత్తపాలెంలో మొక్కలు నాటి పచ్చదనం పెంపుకు పిలుపునిచ్చిన గణబాబు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జూన్ 5 :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పర్యావరణ పరిరక్షణపై వినూత్న సందేశాన్ని ప్రజలకు అందించారు. కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో తన నివాసం నుంచి 89వ వార్డు కొత్తపాలెం పార్క్ వరకు సైకిల్‌పై ప్రయాణించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా**

"ఇన్స్పైర్డ్ బై నేచర్.. ఫర్ క్లైమేట్ ఫర్ ఔర్ ఫ్యూచర్"అనే నినాదంతో జీవీఎంసీ హార్టికల్చర్ విభాగం ఆధ్వర్యంలో కొత్తపాలెం పార్కులో నిర్వహించిన ప్లాంటేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గణబాబు స్వయంగా మొక్కలు నాటి పచ్చదనం పెంపుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ నగరంలో వాహనాల సంఖ్య పెరగడంతో కాలుష్యం కూడా అధికమవుతోందని, దీనిని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. సైక్లింగ్ వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందన్నారు. విశాఖ నగరానికి ప్రధాన సమస్యగా మారిన పోర్టు కాలుష్యంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బొగ్గు రవాణా, నిల్వల కారణంగా ఏర్పడుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు విదేశాల్లో అమలు చేస్తున్న కవర్డ్ కన్వేయర్ సిస్టమ్‌లను పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాలని కోరారు. విశాఖ నగరానికి ప్రకృతి వరంగా లభించిన కొండలు, సముద్ర తీరాలు, పచ్చదనం ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా దేశమంతా పచ్చదనంతో నిండిపోవాలన్నదే మన లక్ష్యంగా ఉండాలని అన్నారు. పారిశ్రామికీకరణ వల్ల ఉపాధి అవకాశాలు, ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతున్నప్పటికీ కాలుష్యం కూడా పెరుగుతోందని పేర్కొన్న ఆయన, దీనిని అధిగమించాలంటే పెద్దఎత్తున వృక్షాలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. చెట్ల నరికివేతను తగ్గించి అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. గ్లోబల్ వార్మింగ్ కారణంగా వాతావరణ పరిస్థితుల్లో తీవ్ర మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ఉదయం వేళల నుంచే అధిక ఉష్ణోగ్రతలు నమోదవడం దీనికి నిదర్శనమన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలపై ఆధారపడటాన్ని తగ్గించి సౌరశక్తి వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే బ్యాటరీ ఆధారిత ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, తాను కూడా వ్యక్తిగతంగా ఈవీ వాహనాన్ని ఉపయోగిస్తున్నానని తెలిపారు.

పట్టణీకరణ, ఆధునీకరణ పెరుగుతున్న నేపథ్యంలో ప్రకృతిని సంరక్షించుకోవడం అత్యవసరమని, ప్రకృతి పరిరక్షణ ద్వారానే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని గణబాబు స్పష్టం చేశారు. కొత్తపాలెం పార్కులో చేపట్టిన మొక్కల నాటే కార్యక్రమం ఒకరోజు కార్యక్రమం కాదని, నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమావతి, జీవీఎంసీ హార్టికల్చర్ అధికారులు పల్లవి, పూజిత, ఏపీడీ చిరంజీవి, మాజీ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, వార్డు నాయకులు బొడ్డేటి విజయ్, సత్తిరాజు, దాడి రమేష్ నాయుడు, దాడి సురేష్, ఎలమంచిలి ప్రసాద్, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామసభ, మొక్కల నాటకం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు జీకేవీధి గ్రామ సచివాలయంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. అనంతరం సచివాలయం ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం జీకేవీధి పంచాయతీ ప్రత్యేక అధికారి,మండల వ్యవసాయ అధికారి దాసరి గిరిబాబు,సచివాలయ కార్యదర్శి పండా పాల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, చెట్ల పెంపకం, హరితహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మండల పెసా అధ్యక్షులు కొర్ర బలరాం,ఉపాధ్యక్షులు కొర్ర భూపతి, పెసా కమిటీ సభ్యులు కొర్ర రాంబాబు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబు రాక్షస పాలన నశించాలి



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 5 :** ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రెండేళ్లుగా ప్రజలను మోసగించిన వెన్నుపోటు చంద్రబాబు రాక్షస పాలన నశించాలి అంటూ సంతబొమ్మాలి లో వైఎస్ఆర్సిపి శ్రేణులు నినాదాలు చేశారు. టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాలి మండల కేంద్రం లోని బస్టాండ్ కూడలి వద్ద చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. వెన్నుపోటు చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా వస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. రోప్ సహాయంతో ర్యాలీ ముందుకు వెళ్లకుండా పోలీసులు ప్రయత్నించగా వైఎస్ఆర్సిపి శ్రేణులు తోసుకుంటూ ముందుకు సాగారు. పోలీసులు దౌర్జన్యం నశించాలంటూ ర్యాలీని ముందుకు సాగించి స్థానిక బస్టాండ్ వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను, టిడిపి మేనిఫెస్టో కాపీలను చించి నిరసన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాల వసంత రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పి .రవి కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బి. మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు నక్క భీమారావు, మార్పు నాగభూషణరావు, సూరాడ రాజారావు, అంగ మల్లేష్, , దుక్క భూషణ్ రెడ్డి , మార్పు అశోక్ చక్రవర్తి, శ్రీరంగం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రింతాడ సచివాలయంలో నూతన గ్రంథాలయం ప్రారంభం

- పీబీఎల్ ట్రాన్స్‌పోర్ట్ సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు
- పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉపయోగపడనున్న గ్రంథాలయం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్5:** అల్లూరి సీతారామరాజు జిల్లా జి.కె.వీధి మండలం రింతాడ గ్రామ సచివాలయంలో పీబీఎల్ ట్రాన్స్‌పోర్ట్ సంస్థ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రమణబాబు, పంచాయతీ ప్రత్యేక అధికారి కళ్యాణ్ (ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ) హాజరై రిబ్బన్ కట్ చేసి గ్రంథాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రమణబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువత, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఈ గ్రంథాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పీబీఎల్ ట్రాన్స్‌పోర్ట్ సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.గ్రంథాలయంలో గ్రూప్–1, గ్రూప్–2, ఎస్ఐ, కానిస్టేబుల్, డీఎస్సీ, ఆర్ఆర్‌బీ తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో పాటు నవలలు, కథలు, ఆదివాసీ చరిత్ర, సంస్కృతికి సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచారు. అలాగే పాఠకుల కోసం టేబుళ్లు, కుర్చీలు, పుస్తకాల ర్యాక్‌లు ఏర్పాటు చేశారు. యువత వినోదం, క్రీడల కోసం వాలీబాల్ కిట్, క్యారమ్స్ బోర్డు, చెస్ బోర్డు, టెన్ కైట్స్ రింగ్, స్కిప్పింగ్ రోప్ వంటి సామగ్రిని కూడా సంస్థ అందించింది.పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని విద్యార్థులు, యువత ఈ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు.మాజీ సర్పంచ్ సోమేష్ కుమార్ మాట్లాడుతూ మానవ వికాసానికి, జ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు పునాది రాళ్లని అన్నారు. పట్టణాలకు వెళ్లి కోచింగ్ తీసుకునే అవకాశం లేని గ్రామీణ యువతకు ఈ గ్రంథాలయం ఎంతో దోహదపడుతుందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ సోమేష్ కుమార్, సచివాలయ సిబ్బంది వీర నవీన్, సత్యనారాయణ, శాంతిప్రియ, బేబీ రాణి, కుమార్, లలిత, లక్ష్మి, సౌందర్య, సింహాచలం, శశికుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాడేరులో సైకిల్ ర్యాలీ

- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి: రాష్ట్ర టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్ళి సుబ్బారావు.
- గిరిజన రైతులకు పండ్లు మొక్కలు, పూల మొక్కలు పంపిణీ -- కాలుష్య నియంత్రణకు సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించిన టీడీపీ నాయకులు



**పాడేరు , పెన్ పవర్, జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్లూరి జిల్లా పాడేరు పట్టణ కేంద్రంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్ళి. సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పాడేరు పురవీధుల్లో సాగిన ఈ ర్యాలీ ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించింది. అనంతరం స్థానిక గిరిజన రైతులకు పూల మొక్కలను, పండ్లు మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొట్టగుళ్ళి సుబ్బారావు మాట్లాడుతూ, ఒకప్పుడు ప్రకృతి స్వచ్ఛంగా ఉండేదని, వాహనాల వినియోగం తక్కువగా ఉండటం వల్ల కాలుష్యం కూడా పరిమిత స్థాయిలో ఉండేదని అన్నారు. ప్రస్తుతం వాహనాల సంఖ్య విపరీతంగా పెరగడం, ప్లాస్టిక్ వినియోగం అధికమవడం వల్ల పర్యావరణం తీవ్ర ముప్పును ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు.భావితరాలకు పచ్చని ప్రకృతిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్లు మనిషికి ప్రాణవాయువును అందించడమే కాకుండా ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, గ్రామ గ్రామాన ఉచిత మొక్కల పంపిణీ చేపడుతూ పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యావరణ హిత కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.అనవసరంగా వాహనాల వినియోగాన్ని తగ్గించి, సాధ్యమైనంత వరకు సైకిళ్ల వినియోగిస్తే కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. ప్రస్తుతం పెరుగుతున్న గాలి కాలుష్యం కారణంగానే శ్వాసకోశ సంబంధిత వ్యాధులు అధికమవుతున్నాయని, ప్రకృతి పరిరక్షణ ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని చెట్టుగా పెంచాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ భూ రెడ్డి రామ్ నాయుడు, బిజెపి మహిళా మోర్చా ఎం రాణి, బీసీ సెల్ జుఃఇ ప్రెసిడెంట్ ప్రశాంత్, కార్లు నాయుడు, వాసవి హిల్స్ ప్రకాష్, గడ్డి కాలనీ మహిళలు ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏజెన్సీ అడవులు పెంచండి పర్యావరణాన్ని కాపాడండి

పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ రోజు ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంతలనాగేశ్వరరావు



**పాడేరు, పెన్ పవర్, జూన్ 5:** ఆదివాసి సంక్షేమ పరిషత్తు రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు అధ్యర్యంలో అల్లూరి జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈ కార్యక్రమం లో మాట్లాడుతు పర్యావరనా దినోత్సవం విశిష్టతను వివరిస్తూ ఏజెన్సీ లో అడవులు అంతరించి పోతుంది అని విలువ అయిన ఫలాలు ఇచ్చే పనస. చింత. మామిడి నేరేడు. మద్ది.లాంటి విలువైన కలప జాతి చెట్లు మాయమైపోతున్నవి ఏజెన్సీ అడవులు అభిహృద్ధి పేరుతో ప్రభుత్వం లు ఎన్నో కోట్లు నిధులు వెచ్చిస్తున్న అడవులు అభిహృద్ధి మాత్రం వెనుక బడి ఉంది అని ఏజెన్సీ గిరిజన అభిహృద్ధి సంస్థ ఐటీడీఏ ఉన్నప్పటికీ ఏజెన్సీలో ఆదివాసుల అభివృద్ధి మాత్రం గుడ్డిలో మెల్లగానే మిగిలిపోయింది పర్యాటక ప్రాంతం అభివృద్ధి పేరుతో అడవులను ధ్వంసం చేస్తూ రోడ్ల నిర్మాణంతో అడవులను ధ్వంసం చేస్తూ అక్రమ నిర్మాణాలు రిసార్ట్ ల పేరుతో చెట్లను తొలగిస్తూ పర్యావరణ హాని చేస్తున్నారు ఎప్పుడో పూర్వీకులు నాటిన చెట్లు తప్ప ఫారెస్ట్ వాలు గాని స్వాయిల్ డిపార్ట్మెంట్ గాని అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ గాని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు గానీ ప్రజలకు వినియోగమైన పనస చింత మామిడి మద్ది నేరేడు మొదలగు కలప జాతికి చెందిన చెట్లను పెంచడం కొరకు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకుని ఉండలేదు అయినా ఏజెన్సీ అభివృద్ధి అంటున్నారే తప్ప ఆదివాసులకు ప్రజలకు అందుబాటులో కనీస సౌకర్యాలు కల్పించలేదు ఏజెన్సీలో విచ్చలవిడిగా గడ్డలు పారుతున్న వ్యవసాయం వెనకబడి ఉన్నది పంటసాయం అందించడానికి బదులుగా అధికారులు భూములు వ్యవసాయానికి పనికి రాకుండా టూరిజానికి మొగ్గు చూపడం టూరిస్టులు తాగి పడేసిన వాడి పడేసిన ప్లాస్టిక్ తో పర్యావరణ హాని తలపెట్టడం సరామాములే అయిపోయింది ఈరోజు అల్లూరి జిల్లా కేంద్రంలో ఎక్కడ చూసినా డ్రైనేజీలు కబ్జాలు ఉన్నాయి మురుగునీరు పారకుండా ఎక్కడికక్కడ అడ్డుకట్ట వేసి ఉన్నారు . ప్లాస్టిక్ ఏ దుకాణంలో చూసిన ఏదో ఒక రూపాన ప్రజలకు అమ్ముతూనే ఉన్నారు పంచాయతీ వారు గానీ రెవెన్యూ వారు గానీ ఎటువంటి అవగాహన చేసే కార్యక్రమాలు చేసి ఉండలేదు ఈరోజు పర్యావరణ దినోత్సవమని ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వ కార్యానిర్వాక అధికారులకు తెలియకపోవడం శోచనీయం ఇదే విషయం అటవీ శాఖ అధికారులు కూడా ఎక్కడా ఈ కార్యక్రమం చేయకపోవడం అధికారులు నిర్లక్ష్యం కు నిదర్శనం టూరిజం పేరుతో అల్లూరి జిల్లా అనంతగిరి అరకు వ్యాలీ డూమ్బ్రిగూడ హుకుంపేట పాడేరు చింతపల్లి కొయ్యూరు ఈ ప్రాంతమంతా టూరిజం పేరుతో భూ ఆక్రమణలు నిరంతరము జరుగుతూనే ఉన్నాయి . రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం ఆర్ ఒ బి శాఖ పట్టించుకోకపోవడం పంచాయతీ అధికారులు కన్నెత్తి చూడకపోవడం వల్ల పర్యావరణ పరిరక్షణ మూలన పడ్డాయి విచ్చల విడిగ ప్లాస్టిక్ వాడడం వల్ల ఏజెన్సీ లో పర్యావరణము దెబ్బ తింటుంది కాగితాలు కే కలెక్టర్ ఆదేశాలు పరిమితం అవుతున్నాయి అధికారులు కన్ను తెరవండి అభిహృద్ధి పేరుతో అడివిని ధ్వసం చెయ్యవద్దు వీలైతే అడవి పెంచడం కోసం పాటుపడండి పేరుకే కోట్లరూపాయలు ఖర్చులు చేస్తున్నట్లు కాకి లెక్కలు చెబుతారు కానీ ఎక్కడ కొత్తగా మొక్కలు నాటిన ఆనవాళు లేవు గౌరవ ఐ టీ డి ఏ ప్రాజెక్టు అధికారి స్పందించి సహజఅడవులు పెంచి ఆదివాసీ లకు ఉపయోగం పడేల చర్యలు తీసుకోవాలి అని అన్నారు

ఈ కార్యక్రమం లో అల్లూరి జిల్లా కమిటీ గెమ్మెల బొంజుబాబు. సోమేల బాలరాజు. జల్లి ప్రసాద్ రావు. కొర్ర క్రాంతి.శరబ అనిల్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఎన్ ఆర్ టెక్ హబ్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ నిర్వహకులు.




**చింతపల్లి పెన్ పవర్ జూన్ 5.** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎన్ ఆర్ టెక్ హబ్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. మన్యం కవి నూనె రమేష్ ఆధ్వర్యంలో చింతపల్లి పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐ ఎం. వినోద్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు తల్లిని జ్ఞాపకం చేసుకునే క్రమంలో భాగంగా ఒక్క మొ క్క నైనా నాటాలని పులిపినిచ్చిన నేపథ్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం శుభ పరిణామంఅన్నారు. ఇప్పటికే వాతావరణం కలుషితమైపోయి సరైన మంచినీరు, గాలి, నీడ లేకుండా పోయాయి అన్నారు. చెట్లు మనిషికి ప్రాణవాయువును అందించడమే కాకుండా ప్రకృతిని కాపాడడంలో ముఖ్య భూమిక పోషిస్తాయి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నాయని, ప్రతి గ్రామంలో ఉచిత మొక్కల పంపిణీ చేపడుతూ పచ్చదనాన్ని పెంపొందించే విధానానికి నాంది వేస్తున్నాయన్నారు. ఆరోగ్యం భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చెట్లు నాటడం వలన భవిష్యత్ తరాలకు మనం మంచి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించిన వారము అవుతామన్నారు. చెట్లు పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సాధ్యమైనంతవరకు పర్యావరణాన్ని కాపాడుకోవాలని, వాహనాల వినియోగాన్ని తగ్గించి, సైకిళ్లు, నడక వంటి వాటికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడు కాలుష్యాన్ని నివారించ గలుగుతామన్నారు. మానవ మనుగడకు చెట్లు ఎంతో ప్రాముఖ్యతను ఇస్తున్నాయని అటువంటి మంచి కార్యక్రమాన్ని ఎన్ ఆర్ టెక్ హబ్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ యాజమాన్యం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎన్ ఆర్ టెక్ హబ్ నిర్వాహకుడు మన్యం కవి నూనె రమేష్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్సై జి. వీరబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివ రంగబాబుకి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు

హర్షం వ్యక్తం చేసిన టెక్కలి నియోజకవర్గ పాత్రికేయులు



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 5 :** శ్రీకాళహస్తిలో శుక్రవారం జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు ఆద్వర్యంలో తెలుగు భాషా చైతన్య సమితి కార్యనిర్వహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ అధ్యక్షతన ఉత్తమ పాత్రికేయ పురస్కారాలు అందించారు. ఈ అవార్డును శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నుంచి జర్నలిస్ట్ ధవళ శివ రంగబాబు మాజీ ఎమ్మెల్సీ, ప్రభుత్వ సలహాదారుడు షరీఫ్ మహమ్మద్ అహ్మద్ చేతులు మీదుగా అవార్డు,

ప్రశంసా పత్రం అందుకున్నారు. సమస్యలను గుర్తించి వెలికితీయటం, లంచాలకు బెదిరింపులకు లొంగకుండా లోతైన నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా వ్రాసే వారికి ఈ సందర్భంగా ఉత్తమ పాత్రికేయులుగా గుర్తించారు. మీడియా పాత్రను గుర్తించి పాత్రికేయులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ఉత్తమ పాత్రికేయులకు సత్కారం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు రంగబాబు మాట్లాడుతూ పాత్రికేయుడి కలం ఎప్పుడూ ప్రజల పక్షానే ఉండాలి, భయానికి, ప్రలోభాలకు లొంగిపోతే సమాజానికి అన్యాయం చేసినట్లవుతుందని అన్నారు. ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది అని చెప్పారు. సభలో ఉన్నవారందరూ లేచి నిలబడి ఆయనకు చప్పట్లతో నీరాజనాలు పలికారు. రంగబాబు ఈ అవార్డుకి ఎంపిక కావటంతో రంగబాబు స్నేహితులు, టెక్కలి నియోజకవర్గ పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు.

## చెట్లు నాటి పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించాలి



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 5 :** సమాజంలో ప్రతి ఒక్కరం ఒక మొక్క నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్ర కుమార్, తహసిల్దార్ సి.హెచ్. ఎస్. వి. కే. ప్రసాదరావు లు పిలుపునిచ్చారు. కోటబొమ్మాలి మండలం కురుదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి చోట చెట్లు నరికేయడం వలన నేడు ఎండల సైతం బగ్గున మండుతున్నాయని, మన నుంచి కార్బన్డాక్సైడ్ ను తీసుకొని ఆక్సిజన్ మనకు ఇచ్చే పరిస్థితులు కనుమరుగవుతున్నాయి అన్నారు. మండుతున్న ఎండలతో భూగోళం బద్దలవుతుందని ఇప్పటికైనా మనమంతా అప్రమత్తమై చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని దత్తత తీసుకొని అది పెరిగే వరకు దాన్ని సమరక్షించుకోవాలని సూచించారు. ప్రకృతి సిద్ధమైన ప్రాణవాయువును మనమే తయారు చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయుల సైతం పాఠ్యాంశాల ఆధారంగా విద్యార్థులకు పర్యావరణం పరిరక్షణపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏ.పీ.ఓ జి. హరిప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చింతపల్లి ఎస్ఎంఐ ఆఫీసు గేటు వద్ద పెట్టిన బండిని తక్షణమే తొలగించాలి.

జడ్పిటిసి పోతురాజు బాలయ్య.

**చింతపల్లి పెన్ పవర్ జూన్ 5.** మండల కేంద్రంలోని ఎస్ఎంఐ ఆఫీసు గేటు వద్ద గిరిజనేతరుడు పెట్టిన బండిని వెంటనే తొలగించాలని చింతపల్లి జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజనేతరులు స్థానిక పెట్రోల్ బంకు వద్ద చేపడుతున్న ఇంటి నిర్మాణాన్ని అలాగే స్థానిక ఎస్ఎంఐ ఆఫీస్ గేటు వద్ద పెట్టిన బండిని తొలగించాలని రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారన్నారు. ఈ విషయాన్ని తాము స్వాగతిస్తున్నామని ఇంటి నిర్మాణం నిలుపుదల చేయగా ఎస్ఎంఐ ఆఫీసు వద్ద పెట్టిన బర్ఢేని తొలగించుటలో అధికారులు తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎస్ఎంఐ ఆఫీస్ ఎదురుగా పెట్టిన వడ్డీని తొలగించడంలో అధికారుల తీరు పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. గతంలో రోడ్డు వెడల్పు లో భాగంగా గిరిజన వ్యాపారులు మాత్రమే నష్టపోయారని ఒక్క గిరిజనేతర వ్యాపారి నష్టపోయినట్లు కనిపించలేదన్నారు. గిరిజన వ్యాపారులు నష్టపోయిన దానిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు. స్థానిక పాత బస్టాండ్ లో ఒక గిరిజనేతర వ్యాపారి ముగ్గురు గిరిజన వ్యాపారుల బడ్డీలను తొలగించుటకు తీవ్రంగా ప్రయత్నం చేశారని దానిని అప్పట్లో ముందుండి తాము అడ్డుకున్నామని అన్నారు. దీంతో పాడేరులో ఉన్న అధికార పార్టీ ప్రతినిధి సహాయంతో ముగ్గురు గిరిజన వ్యాపారుల మీద ఎస్పీ గారికి ఫిర్యాదు చేసి కేసులు బనాయించడానికి చూశారని అయినప్పటికీ తామేమి వెనుకంజ వేయలేదని అన్నారు. ప్రస్తుతం ఆ ముగ్గురు వ్యాపారులు తమ తమ వ్యాపారాలు చేసుకుంటున్నారని అన్నారు. ఇదే క్రమంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద గిరిజన నిరుద్యోగులు వేసుకున్న వడ్డీలను ఆగమేఘాల మీద తొలగించారని, చేసేదేమీ లేక తమ బడ్డీలను ఐటిడిఏ క్వార్టర్స్ లో ఉన్న చిన్న స్థలంలో వడ్డీలను పెట్టుకుని ఉపాధి పొందుదామని చూసిన వారికి అక్కడ కూడా చుక్క ఎదురయిందని వాపోయారు. ప్రస్తుతం నిరుద్యోగులు వీధిన పడ్డారని కనీసం వారికి మద్దతుగా నిలిచే వారే లేకుండా పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక బలం, ఇంకా బలం ఉన్న గిరిజనేతరులైతే వారిని అడిగే నాధుడే లేదని విమర్శించారు. ఎస్ఎంఐ ఎదురుగా బడ్డీ పెట్టిన వ్యాపారికి గిరిజన నాయకులు కొమ్ము కాయడం మరీ విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఐదవ షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనులకు సర్వాధికారాలు ఉన్నప్పటికీ ఏమీ చేయలేని దుస్థితిలో ఉన్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏమైనాప్పటికీ ఎస్ఎంఐ ఆఫీస్ గేటు వద్ద గిరిజనేతరుడు పెట్టిన బండిని అధికారులు తక్షణమే తొలగించకపోతే రోడ్ల వెడల్పులో నష్టపోయిన గిరిజన నిరుద్యోగుల చేత తహసిల్దార్ కార్యాలయం దగ్గరలో గల ఆర్ అండ్ బి స్థలంలో బడ్డీలు పెట్టిస్తామని ఆయన తెలిపారు. అదే క్రమంలో ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న ప్రభుత్వ స్థలాలు గిరిజన నిరుద్యోగ యువతకు ఇచ్చి వారికి ఉపాధి చూపాలని ఆయన అధికారులను కోరారు. లేనిపక్షంలో ఉద్యమించి ఆ స్థలాలను ఆక్రమించుకొని అక్కడే బడ్డీలను ఏర్పాటు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇల్లు కట్టిన వారు, బడ్డీ పెట్టినవారు గిరిజనేతరులే అయినప్పటికీ అక్కడ కూడా అధికారులు వ్యత్యాసం చూపించారన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు పైరవీలకు తలవంచకుండా ఇరిగేషన్ ఆఫీస్ గేటు వద్ద పెట్టిన బండిని వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఉన్నతాధికారుల స్పందన కూడా కరువైన పక్షంలో అన్ని ప్రజా సంఘాల సహాయ సహకారతో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు'
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరి మృతి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 5:** మండల కేంద్రంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు గిరిజనులు చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, జీకేవీధి పెట్రోల్ బంక్ రోడ్డుపై సోమవారం రాత్రి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న గాసిరాంను బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పాదచారుడు గాసిరాంతో పాటు బైక్ నడుపుతున్న బాబూరావుకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమించడంతో విశాఖపట్నంలోని కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి గాసిరాం మృతి చెందగా, శుక్రవారం బాబూరావు కూడా కన్నుమూశారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఒకే ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబాల్లో విషాదం నెలకొంది. స్థానికులు సంతాపం వ్యక్తం చేశారు.

## " మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి"

జూనియర్ సివిల్ జడ్జి మాధురి



**టెక్కలి, పెన్ పపవర్ జూన్ 5 :** ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని టెక్కలి పూర్తి అదనపు జూనియర్ సివిల్ జడ్జి యు. మాధురి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు టెక్కలి ఇంచార్జి సీనియర్ సివిల్ జడ్జి కె. శారదాంబ సూచనలు మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం కోర్టుల సముదాయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణంలో మార్పులు వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్, ప్రభుత్వ న్యాయవాది డి. వి. వివేకానంద, ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో ఒకరు మృతి...!

**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 5 :** ఎండ తాకిడి ఎక్కువ కావడంతో వడదెబ్బతో ఒకరు మృతి చెందారు. మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన ఉబ్బల కాంతం 75 సంవత్సరాలు శు క్రవారం వడదెబ్బ తాకిడికి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.




## ఖరీఫ్ లో అధిక దిగుబడుల సాధనకు నాణ్యమైన విత్తనాల వినియోగం అత్యంత కీలకం.



విత్తన దినోత్సవ కార్యక్రమంలో ఏడిఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి.

**చింతపల్లి పెన్ పవర్ జూన్ 5.** ఖరీఫ్లో అధిక దిగుబడిన సాధనకు నాణ్యమైన విత్తనాలు వినియోగం అత్యంత కీలకమని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్. ఏ. అప్పలస్వామి అన్నారు. శుక్రవారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం చింతపల్లిలో ఉన్నతశ్రేణి మరియు గిరిజన మండలాల రైతులకు ఖరీఫ్ పంటల సాగుపై అవగాహన కార్యక్రమాన్ని కల్పించేందుకు విత్తన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ అప్పలస్వామి మాట్లాడుతూ ఖరీఫ్లో అధిక దిగుబడుల సాధనకు నాణ్యమైన విత్తనాల వినియోగం అత్యంత కీలకమని తెలిపారు. రైతులు 80 శాతానికి పైగా మొలక శాతం కలిగిన విత్తనాలను వినియోగించాలని పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని అధికవ్యయంతో కూడిన హైబ్రిడ్ రకాల కంటే మధ్య కాలిక మరియు స్వల్పకాలిక రకాలను ఎంపిక చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ సందర్భంగా మైసూర్ మల్లిక వంటి స్థానిక వరి భూమాతృక రకాల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. దేవుళ్ళు మాట్లాడుతూ ఉన్నత శ్రేణి మరియు గిరిజన మండలాల్లో సేంద్రీయ వ్యవసాయానికి విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. స్థానిక వరి రాగి మరియు ఇతర సాంప్రదాయ పంట రకాలను పరిరక్షిస్తూ సేంద్రీయ సాగును ప్రోత్సహించాలని విశాఖపట్నం వంటి పట్టణాల్లో పెరుగుతున్న సేంద్రీయ ఉత్పత్తుల డిమాండ్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జోనల్ సీడ్ ప్రొడక్షన్ ఆఫీసర్ డాక్టర్ . కే.బయ్యపురెడ్డి మాట్లాడుతూ ధ్రువీకరించిన న్యాయమైన విత్తనాల వినియోగం ద్వారా మెరుగైన మొలక ఏకరీతి పంట పెరుగుదల మరియు అధిక ఉత్పాదకత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బీజామృతం తయారీ, విత్తన శుద్ధి మరియు సహజ వ్యవసాయంలో దాని ప్రాముఖ్యతను రైతులకు బియ్యం సందీప్ నాయక్ వివరించారు. మండల వ్యవసాయ అధికారి మధు కుమార్ మాట్లాడుతూ రైతులు ధ్రువీకరించిన విత్తనాలను వినియోగించి వ్యవసాయ శాఖ మరియు విశ్వవిద్యాలయం సూచించే శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు వరి, రాగి, మొక్కజొన్న, కొర్రలు, సామలు, తదితర పంటలపై అనువైన రకాలు విత్తన శుద్ధి మొలక పరీక్ష పోషక యాజమాన్యం మరియు సమీకృత చీడపీడల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. విత్తన దినోత్సవం లో పాల్గొన్న రైతులకు మైసూర్ మల్లిక వరితో తయారుచేసిన భోజనాన్ని పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పీ జోగారావు, డాక్టర్ పి బాల హుస్సేన్ రెడ్డి, డి వెంకటేష్, అసరాడ, ఏ బలం, దుస్తర్లపాలెం గ్రామాలకు చెందిన ప్రగతిశీల రైతులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ డైరెక్టర్ గా ఎస్ సూర్య నారాయణ.

**టి.ఆర్. హ్యూమన్ రైట్స్ ౘ యాంటీ కరప్షన్ అసోసియేషన్ సౌత్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా సల్లంగి సూర్యనారాయణ నియామకం**



**హుకుంపేట పెన్ పవర్ జూన్ 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట

టి.ఆర్. హ్యూమన్ రైట్స్ ౘ యాంటీ కరప్షన్ అసోసియేషన్ సౌత్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా సల్లంగి సూర్యనారాయణ ను నియమించినట్లు సంస్థ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షుడు తర్మంగి రావులపల్లి శుక్రవారం తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయనఈవిషయాన్నివెల్లడించచా రు.సంస్థ జాతీయ స్థాయి కార్యకలాపాల నిర్వహణతో పాటు పూర్తి బాధ్యతలను సల్లంగి సూర్యనారాయణ కు అప్పగించినట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ, న్యాయబద్ధమైన విధానాల ప్రకారం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో సంస్థను మరింత బలోపేతం చేయడం, విస్తరించడం కోసం కృషి చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

ఇకపై సంస్థ పేరుతో నిర్వహించే కార్యక్రమాలు, సమావేశాలు, నియామకాలు లేదా ఇతర కార్యకలాపాలు సౌత్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సల్లంగి సూర్యనారాయణ అనుమతి, ఆదేశాల మేరకే చేపట్టాలని సూచించారు. సంస్థ సభ్యులు, కార్యకర్తలు, బాధ్యులు అందరూ సంస్థ విధి విధానాలను పాటించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ప్రజలకు సేవ చేయడంలో ఆశా కార్యకర్తల పాత్ర కీలకం




ఎయిమ్స్ బృంద సభ్యులు

**జి.మాడుగుల. పెన్ పవర్ జూన్(5)** గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఆశ కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని ఎయిమ్స్ న్యూఢిల్లీ బృంద సభ్యులు పేర్కొన్నారు. గడుతూరు గ్రామ పంచాయతీలో గురువారం నిర్వహించిన విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ (ఎనూచీజ) సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్), న్యూఢిల్లీ ఆధ్వర్యంలో, ఈక్విప్ ప్రాజెక్ట్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ వై.ఎస్. కుసుమ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న ఆరోగ్య సమస్యలు, పారిశుధ్యం, పోషకాహార లోపాలపై సమగ్రంగా చర్చించి, వాటి నివారణకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు.

మలేరియా, డెంగ్యూ, క్షయవ్యాధి వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి బాధితులకు సకాలంలో వైద్యం అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే శిశు, మాతృ మరణాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. తీవ్రమైన, మోస్తరు పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి అవసరమైతే పోషకాహార పునరుద్ధరణ కేంద్రాలకు తరలించాలని తెలిపారు.

ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలకు ప్రత్యేక అవగాహన కల్పించిన ఎయిమ్స్ బృందం, ప్రతి రోజు గ్రామ సందర్శనలు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించింది. గ్రామ ప్రజల్లో ఆరోగ్య అవగాహన, పరిశుభ్రత, పోషకాహారంపై చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి అత్చంనాయుడు, ఎయిమ్స్ బృంద సభ్యులు దిలీప్ కుమార్, విద్యాసాగర్, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ పేరినాయుడు, హెల్త్ అసిస్టెంట్ బాలయ్యదొర, ఏఎన్ఎం శాంతికుమారి, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫుల్ టైమ్ తాహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన అన్నాజీ రావు

✷ ఎమ్మార్వోను అభినందిస్తూ సన్మానించిన జనసేన టీడీపి నేతలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 5:** జీకే వీధి మండలానికి ఫుల్‌టైమ్ తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన అన్నాజీరావును స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్,జనసేన పార్టీ నాయకుడు మాజీ పీఏసీఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్ తదితరులు అన్నాజీరావుకు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. అందరి సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తానని అన్నాజీరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.ఎ

## పొగాకు, మద్యం, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

ఐసిడిఎస్ సూపర్వైజర్ జి. సౌజన్య.



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 5.** పొగాకు, మద్యం, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని తాజంగి ఐసిడిఎస్ సూపర్వైజర్ జి. సౌజన్య అన్నారు. శుక్రవారం తాజంగి మరియు బీటా లైన్ అంగన్వాడీ కేంద్రాలలో కిషోరీ వికాసం కార్యక్రమం నిర్వహించారు. కిషోర్ ఈ వికాసం 20 26 వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమం సెషన్ 11 లో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు మద్యం డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కిశోర బాలబాలికలకు అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు బానిస అయితే శారీరక మానసిక ఆరోగ్యానికి అలాగే కుటుంబానికి మరియు సమాజానికి ఎంతో నష్టం వాటిల్లుతుందన్నారు. కౌమార దశలో మత్తు పదార్థాలు సేవించే వారిపై తీవ్ర ప్రభావాలు ఉంటాయన్నారు. మత్తు పదార్థాలను ఎలా అధిగమించాలి అలాగే జీవితంలో విద్యాపరంగా ఆర్థికపరంగా ఎటువంటి నిర్దేశాలను ఏర్పాటు చేసుకోవాలి, నిర్దేశించుకున్న లక్ష్యాలను ఏ విధంగా శ్రమించి సాధించుకోవాలి అనే దానిపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మద్యం పొగాకు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజ హితానికి దోహదపడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు బి. నీలిమ, డి. జానకమ్మ, ఎల్. భవాని తాజంగి పంచాయితీ పరిధిలోని 35 మంది కిషోర్ బాల బాలికలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 5 :** పర్యావరణ పరిరక్షణ కోసం మానవాళి మనుగుల కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోటబొమ్మాలి కోర్టు ఫుల్ అడిషనల్ ఛార్జి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు కుమారి ఎం. రోషిణి అన్నారు. కోటబొమ్మాలి కోర్టు సముదాయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలుష్యం, ప్లాస్టిక్ వాడకం, అటవీ నిర్మూలన, తదితర ప్రధాన సమస్యల కారణంగా భూతాపం పెరిగి పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం మనమంతా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి నీరు, విద్యుత్ వాడకాన్ని ఆదా చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని ఆమె వివరించారు.; ఈ కార్యక్రమంలో ఏ జి పి పల్లి వాసుదేవ రావు, న్యాయవాదులు పూజారి వాసుదేవరావు, వి.అప్పలనాయుడు,సూపరింటెండెంట్ ముద్దాడ వెంకట రమణ, కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది న్యాయవాదులు పాల్గొన్నారు.

# చిన్నజడుమూరు, పెద్దజడుమూరులో టీడీపీ యూనిట్ స్థాయి సమావేశాలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 5:** మండలంలోని సంకాడ పంచాయతీ పరిధిలోని చిన్నజడుమూరు, పెద్దజడుమూరు గ్రామాల్లో టీడీపీ ఆధ్వర్యంలో యూనిట్ స్థాయి సమావేశాలు నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు దేశగిరి గోవిందరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాలకు మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు, క్లస్టర్ ఇన్‌చార్జి పడేలు పాండురాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్య, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ తదితర ప్రజా సమస్యలపై గ్రామస్తులతో కలిసి చర్చించారు. సమస్యల పరిష్కారం కోసం గ్రామస్తుల సమక్షంలో తీర్మానం చేసి, దాని ప్రతిని 'మై టీడీపీ' యాప్ ద్వారా పార్టీ కార్యాలయానికి పంపించారు.ఈ సందర్భంగా పొత్తూరు కొండలరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను పార్టీ దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గ ఆర్గనైజింగ్ కార్యదర్శి తగ్గి సోమరాజు, యూనిట్ ఇన్‌చార్జి మామిడి చంటిబాబు, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు దేశగిరి గంగాధర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కాకూరు చిన్న శివకేశవ, గ్రామ కమిటీ కోశాధికారి దేశగిరి సంజీవరావు, మామిడి సత్యవతి తదితరులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పద్మనాభం ఎమ్మార్వోగా దాడిశెట్టి శైలజ బాధ్యతల స్వీకరణ




**పద్మనాభం,పెన్ పవర్, జూన్ 05 :**పద్మనాభం మండలం విజయనగరం జిల్లా నెల్లిమర్లలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న దాడిశెట్టి శైలజకు పదోన్నతి లభించింది. ఈ నేపథ్యంలో ఆమెను పద్మనాభం మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో)గా నియమించారు.

శుక్రవారం ఆమె పద్మనాభం ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే రెవెన్యూ సంబంధిత సమస్యలు, అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, సమర్థవం తమైన సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ం

## కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాల రాస్తుంది.

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు.




**నర్సీపట్నం, పెన్ పవర్ (జూన్ 05)** :కార్మిక హక్కులను కాలరాస్తూ, పెట్టుబడిదారులకు కేంద్ర ప్రభుత్వం కొమ్ము కాస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సీపట్నంలోని కార్మిక సంఘాలతో ఏర్పాటుచేసిన సదస్సులో ప్రధానంగా లేబర్ కోడ్ లు రద్దు వలన జరుగుతున్న నష్టాలు చర్చించారు. బిజెపి రోజుకు 10 నుండి 12 గంటలు పనిచేసేలా చట్టం రూపొందించిందని మండిపడ్డారు. చికాగో అమరుల రక్తంతో సాధించుకున్న చట్టాలను కాల గర్భంలో కలిపేయడం కార్మికులు కుటుంబాల కడుపు కొట్టడమే అన్నారు. ఈ నేపథ్యంలో పోరాటాలకు సిద్ధం కావాలి అని సంఘాల నాయకులు కు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎ.చిన్నంనాయుడు, జి సత్యనారాయణ, రమణ, అప్పారావు, కె.ఏసుబాబు, ఎస్ నాగేశ్వరరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పిల్లల శారీరిక మానసిక ఎదుగుదల లోపాల ఆధునిక పద్ధతిపై కార్యకర్తలకు శిక్షణ.

వైద్యాధికారి జగదీష్ నాయక్.



**కొయ్యూరు,పెన్ పవర్ జూన్ 5 :** రానున్న కాలంలో కృత్రిమ మేధస్సు,సాంకేతికను ఉపయోగంతో జీరో నుండి 6ఏళ్ళ వయస్సు గల పిల్లల శారీరక, మానసిక మరియు ఎదుగుదల లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించే ఒక ఆధునిక పద్ధతి పై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కల్పించారు. ఈ మేరకు సిడి పిఓ దేవమణి ఆధ్వర్యంలో శుక్రవారం ఇక్కడ ఐసిడిఎస్ కార్యాలయంలో మండల పరిధిలో కార్యకర్తలకు పిల్లల ఆరోగ్యాన్ని,ఎదుగుదలను పర్యవేక్షించడానికి కార్యకర్తలకు సహాయపడటానికి ఈ టెకానాలజీను తీసుకువచ్చినట్టు డాక్టర్ జగదీష్ నాయక్ తెలిపారు. పిల్లల బరువు, ఎత్తు, మైల్స్టోన్ ( నడక, మాటలు) మాన్యువల్ గా రికార్డ్ చేస్తాయని ఆయన అన్నారు. కానీ ఏ ఐ స్క్రీనింగ్ ద్వారా మొబైల్ వాడకం,అంగన్వాడీ టీచర్లు ఒక ప్రత్యేకమైన నవచేతన యాప్ ను ఉపయోగిస్తారని తెలిపారు. పిల్లల ప్రారంభ దశలోనే గుడ్డితనం, వినికిడి తదితర లోపాలను గుర్తించటం చేస్తాయని డాక్టర్ ఈ శిక్షణ కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, బిపిసి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినియోగదారుల సౌకర్యార్థం సీలేరుకు అదనంగా జీసీసీ డీఆర్ డిపో



ప్రారంభించిన తహసీల్దార్ అన్నాజీరావు

**సీలేరు,పెన్ పవర్,జూన్ 5:** గూడెం కొత్త వీధి మండలం సీలేరు ప్రాంతానికి నూతనంగా మంజూరైన రెండో జీసీసీ డీఆర్ డిపోను శుక్రవారం మండల తహసీల్దార్ అన్నాజీరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సౌకర్యార్థం సీలేరు ప్రాంతానికి అదనంగా రెండో జీసీసీ డిపోను అధికారులు మంజూరు చేశారని తెలిపారు. ఈ డిపో పరిధిలో చింతపల్లి క్యాంప్, శివాలయం వీధి, అల్లూరివీది, దుర్గావీది, లైకోన్పూర్, చంద్రుపల్లి గ్రామాలకు చెందిన సుమారు 400 మంది లబ్ధిదారులకు ప్రతి నెలా నిత్యావసర సరుకులను నూతన డిపో ద్వారా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.కొత్త డిపో ఏర్పాటుతో లబ్ధిదారులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ ప్రాంతంలోనే సరుకులు పొందే అవకాశం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ జెన్‌కో ఈఈ టి. అప్పలనాయుడు, ఆర్ఐ మజ్జి బాల, మాజీ సర్పంచ్ పి. దుర్గో, మాజీ వైస్ సర్పంచ్ కె. వల్లీప్రసాద్, కూటమి నాయకులు సన్యాశిరావు, కాశీ, బాలకృష్ణ, రాము, డీసీసీ కార్యదర్శి కారే శ్రీనివాస్, డిపో నిర్వాహకురాలు దుర్గాతో పాటు పలువురు పాల్గొన్నారు

# పెట్రోల్, డీజిల్ సమస్య పరిష్కరించాలి

- క్యాన్లలో డీజిల్ ఇవ్వాలని రైతుల విజ్ఞప్తి
- తహసీల్దార్‌కు రైతుల వినతి



**సీలేరు,పెన్ పవర్,జూన్ 5:** జీకేవీధి మండలంలోని దారకొండ, దుప్పులవాడ, గుమ్మిరేవుల పంచాయతీల్లో నెలకొన్న పెట్రోల్, డీజిల్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానిక రైతులు శుక్రవారం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో ట్రాక్టర్లు, పవర్ టిల్లర్ల నిర్వహణకు పెట్రోల్, డీజిల్ అత్యవసరమని తెలిపారు. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు పెట్రోల్ బంకుల్లో క్యాన్లలో ఇంధనం ఇవ్వడం లేదని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.దారకొండ, దుప్పులవాడ, గుమ్మిరేవుల పంచాయతీల పరిధిలో పెట్రోల్ బంకులు లేకపోవడంతో రైతులు సీలేరుకు 20 కిలోమీటర్లు, జీకేవీధికి 36 కిలోమీటర్లు ప్రయాణించి ఇంధనం తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వివరించారు. వ్యవసాయ పనుల సమయంలో ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతోందన్నారు.అందువల్ల ప్రభుత్వం స్పందించి సీలేరు పెట్రోల్ బంకులో వ్యవసాయ అవసరాల కోసం క్యాన్లలో పెట్రోల్, డీజిల్ అందించేలా ప్రత్యేక అనుమతులు ఇవ్వాలని మూడు పంచాయతీల రైతులు కోరారు.

## జిల్లాలో ఆహార రంగంలో ఉన్న ఎమ్ఎస్ఎంఈ పరిశ్రమ ప్రతినిధులు,

- విశాఖపట్నం వేదిక గా జులై 9, 10 తేదీల్లో నిర్వహిస్తున్న వరల్డ్ ఫుడ్ ఇండియా - 2026 లో స్టాళ్లను ఏర్పాటు చేసుకొని, తమ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకొను కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ కె.బాలకర్ణ

**పాడేరు, పెన్ పవర్,జూన్ 05:**కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి సహకారం తో జూలై, 9, 10 తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల క్రీడా ప్రాంగణం, విశాఖపట్నం నందు వరల్డ్ ఫుడ్ ఇండియా– 2026 దక్షిణ రాష్ట్రాల ఎడిషన్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తునట్లు జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ బాలకర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ కార్యక్రమం నందు దక్షిణ రాష్ట్రల ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ వారి వివిధ ఉత్పత్తుల ప్రదర్శన, స్టాల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీ ఏర్పాటుకు, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, అవగాహనా సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర, రాష్ట్రల మంత్రివర్యులు, ప్రముఖ కంపెనీ యజమానులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమం ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ( ఎంఎస్ ఎంఈ ) తమ యొక్క ఉత్పత్తులను విస్తృత మార్కెటింగ్, వ్యాపార అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు.

ఈ అవకాశాన్ని ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉన్న పరిశ్రమల యజమానులు ఉపయోగించుకోవాలని, తమ స్టాళ్ళ ఏర్పాటు చేసుకోవడం ద్వారా తమ ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు పెంచుకోని తమ వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని తెలియజేసారు. దీనికి సంబంధించి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కొరకు హ్ట్టజూం://తీవస్త్రఱశీఖ్రీ.ఙశీతీశ్రీసటశశీసఱఅసఖ్రు.స్త్రశీజ.అఅ /=వస్త్రఱర్‌తీఖ్‌ఱశీఅం/ఱఅసవఞ.జూష్ట్రజూ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేసారు. వరల్డ్ ఫుడ్ ఇండియా– 2026 సదరన్ స్టేట్ ఎడిషన్ కార్యక్రమ వివరాల కొరకు జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ ఫోన్ నెంబర్ .6302723418 సంప్రదించాలన్నారు.

# టెక్కలి సాగునీటి ప్రాజెక్టులకు రూ.7.88 కోట్లు మంజూరు

- ముఖ్యమంత్రి చంద్రబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి అచ్చన్న
- మంత్రి అచ్చన్న ప్రత్యేక చొరవ నిరంతర కృషి ఫలితం

**టెక్కలి, పెన్ పవర్ జూన్ 5 :** టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కొండపేట ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ, మదనగోపాలసాగరం ఎత్తిపోతల పథకం ఆధునీకరణ పనులకు మోక్షం లభించింది. ఈ రెండు ప్రాజెక్టుల పనుల కోసం ప్రభుత్వం రూ.7.88 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ జీవో ఆర్టీ సంఖ్య 308ను శుక్రవారం జారీ చేశారు. అధికారిక ఉత్తర్వుల ప్రకారం.. కొండపేట స్కీమ్ పునరుద్ధరణకు రూ.3.77 కోట్లు, మదనగోపాలసాగరం స్కీమ్ ఆధునీకరణకు రూ.4.11 కోట్లు కేటాయించారు.

ఈ నిధుల మంజూరుకు స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిరంతర కృషి, ప్రత్యేక చొరవ వల్లే సాకారమైంది. నియోజకవర్గంలో సాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఈ రెండు ఎత్తిపోతల పథకాలను అత్యవసరంగా పునరుద్ధరించాలని మంత్రి అచ్చెన్నాయుడు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఏపీఎస్ఐడీసీ అధికారుల ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేయించి, ఆర్థిక శాఖ నుంచి సత్వరమే నిధులు మంజూరయ్యేలా ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మంత్రి పట్టుదలతోనే దశాబ్దాల నాటి ఈ సాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించిందని ఈ ప్రాంత రైతాంగం కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



ఈ నిధుల ద్వారా పనులను వేగంగా ప్రారంభించి, సకాలంలో పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ రెండు ఎత్తిపోతల పథకాలు అందుబాటులోకి వస్తే కొండపేట కింద 2,500 ఎకరాలు, మదనగోపాలసాగరం కింద 3,300 ఎకరాల చొప్పున.. మొత్తంగా టెక్కలి నియోజకవర్గంలోని 5,800 ఎకరాల ఆయకట్టుకు పుష్కలంగా సాగునీరు అందుతుందని అధికారులు వెల్లడించారు.

రైతు సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం: మంత్రి అచ్చెన్నాయుడు జిల్లాలోని ప్రతి ఎకరాకూ సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల టెక్కలి నియోజకవర్గంలో మూతపడిన, జీర్ణావస్థకు చేరిన ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించడానికి తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. కొండపేట, మదనగోపాలసాగరం స్కీమ్‌ల ఆధునీకరణ ద్వారా 5,800 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని తెలిపారు. ఈ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి రైతులకు త్వరగతిన నీరందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

## కొయ్యూరు నూతన తహసీల్దార్ గా ప్రసాదరావు బాధ్యతలు స్వీకరణ.



**కొయ్యూరు,పెన్ పవర్ జూన్ 5 :** కొయ్యూరు మండల నూతన తహసీల్దార్ గా కె.ప్రసాదరావు నియమితులైయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడ కార్యాలయంలో ఆయన తన బాధ్యతలను స్వీకరించారు. విశాఖ కలెక్టర్ లో పరిపాలన అధికారిగా ఇప్పటి వరకు పనిచేస్తున్న ఆయనను ప్రమోషన్ పై కొయ్యూరు మండల తహసీల్దార్ నియమించడంతో శుక్రవారం నూతన తహసీల్దార్ భాధ్యతలను స్వీకరించారు.ఇంతవరకు ఇక్కడ తహసీల్దార్ గా పనిచేసిన మురళీబాబు విశాఖ సీతమ్మధార మండల రెవెన్యూ తహసీల్దార్ గా బదిలీ పై వెళ్ళినట్టు తెలిపారు. నూతనంగా నియమితులైన తహసీల్దార్ ప్రసాదరావు కు డి టీ లు కుమారస్వామి, అప్పన్న ఆర్ ఐ లు రాజన్నదొర, వి ఆర్ ఓ లు, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

కుమ్మరపల్లిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 5:** మండలంలోని సంకాడ పంచాయతీ పరిధిలోని కుమ్మరపల్లి గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సచివాలయ కార్యదర్శి రాజుబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దేశగిరి గోవిందరావు, జనసేన పంచాయతీ అధ్యక్షుడు ఊలం ఈశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మానవ జీవనానికి ఆధారమైన గాలి, నీరు, నేల, వృక్షాలు పర్యావరణంలో కీలక భాగాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి డంబూరు చిట్టిబాబు, కార్యదర్శి మట్లాడబోయిన రాజారావు, యూనిట్ ఇన్‌చార్జి మామిడి చంటిబాబు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేశగిరి గంగాధర్, కోశాధికారి దేశగిరి సంజీవరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కాకూరు చిన్న కేశవతో పాటు కుమ్మరపల్లి, డింగరాయ్ గ్రామాలకు చెందిన గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ లో వచ్చే అర్జీలను నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలి.

- పిజిఆర్ఎస్ కు 107 అర్జీలు.
- జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ



**పాడేరు , పెన్ పవర్,జూన్ : 05:** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక( పి జి ఆర్ ఎస్ ) కు 107 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో
జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ , పాడేరు ఐటిడిఏ పివో ఆదిత్య వర్మ, ఇంచార్జ్ డిఆర్వో ఎమ్ వి ఎస్ లోకేశ్వరరావులతో కలసి సంయుక్తంగా వివిధ మండలాలలోని, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతిన అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులను ఎంత గడువులోగా పరిష్కరిస్తారో ఫిర్యాదుదారునికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అర్జిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.
జిల్లాలో ప్రతి శుక్రవారం జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి తప్పనిసరిగా జిల్లా అధికారి ఆ శాఖకు సంబందించిన సమగ్ర సమాచారంతో హాజరుకావాలని అలా హాజరుకాలేని అధికారి ముందుగానే అనుమతి పొందాలని ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ లో జిల్లా అధికారి మాత్రమే ఉండాలని, అర్జీదారుని నమోదు కౌంటర్ దగ్గర కింద స్థాయి శాఖ అధికారి మాత్రమే ఉండేవిదంగా చూడాలాని తెలిపారు.
పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయిలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక నిర్వహించాలని ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అలా లేని ఎడల వారిపై తగు శాఖపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. గ్రామ సచివాలయ పరిధిలో ప్రతిరోజు ప్రజా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలన్నారు. మండల స్థాయిలో వచ్చే అర్జీలను మండల స్థాయి లోనే పరిశీలించినట్లయితే, జిల్లా స్థాయిలో ఎక్కువ మంది ప్రజా ఫిర్యాదులు చేసేందుకు రారని, అలాగే ఫిర్యాదులు తగ్గుతాయని తద్వారా వాటిని వెంటనే పరిష్కరించగలరని తెలిపారు. ప్రతి ఒక్కరికి జిల్లా అధికారుల వివరాలు తెలిసి ఉండాలని, మండల తాసిల్దార్, ఎంపీడీవో, మండలనికి సంబంధించిన అధికారుల వివరాలు తెలుసుకొని ఉండాలన్నారు.
గ్రీవెన్స్ లో ఇచ్చే అర్జీలు పూర్తిగా పరిశీలించి సంబంధిత శాఖకు పంపే విధంగా చూడాలన్నారు.
అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని,అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు.
అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవఎశీయఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు.
ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే సమస్యలపై ప్రభుత్వం ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తుందని ఐవిఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను తీసుకుంటుందని, ప్రజల యొక్క ఫిర్యాదులు పరిష్కరించి వారి యొక్క సంతృప్తి స్థాయిలు పెంచాలని, ఈ ప్రక్రియలో జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి ఏ స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయో ఆ స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల పరిధిలో ఉన్నటువంటి ఫిర్యాదుదారులు లతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సమస్య ఎందుకు పరిష్కారం కాదో బాధ్యతగా ఫిర్యాదు దారుణకు వివరించాలన్నారు. ప్రత్యేకంగా భూ సంబంధిత సమస్యలపై వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించేటప్పుడు ఖచ్చితంగా ఫిర్యాదు దారుని భూ రికార్డులను తనిఖీ చేయాలని, ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంతో క్రోడీకరించి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడాలన్నారు. మండల స్థాయి అధికారులు సమస్యలను పరిష్కరించుటలో కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు.
ఈ రోజు స్వీకరించిన ఫిర్యాదులు భూ సంబంధించిన అర్జీలు, రెవెన్యూ, పోలీస్,రూరల్ వాటర్ సప్లై ఇంజనీరింగ్ కి సంబందించిన త్రాగునీరు,
రెవిన్యూ, విద్యుత్ , అటవీ శాఖ , ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్, పంచాయతీ రాజ్, పిఆర్ ఇంజనీరింగ్,ఎస్ ఏం ఐ, ఆర్ఓఎఫ్ఆర్,పెన్షన్, రోడ్లు భవనాలు , వైద్య శాఖలకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వచ్చాయని,మండలాల లోని వివిధ గ్రామాలలో రహదారులు , త్రాగునీరు , విద్యుత్ సౌకర్యం కల్పించాలని అర్జీదారులు అర్జీలు సమర్పించారన్నారు.
ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమళ , జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి పి. బాబు, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బిఎస్ నంద్, డిఆర్డిఏ పిడి వి. మురళి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి . కృష్ణ మూర్తి నాయక్ , స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మోహన్, ఆర్ బ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఝాన్సీ రామ్ పడాల్, లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు, వ్యవసాయ శాఖ అధికారి, ఉద్యానవన శాఖ అధికారి, ఐ టి డి ఏ పరిపాలనాధికారి హేమలత, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు పలు మండలల తాహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలి

- పచ్చదనమే భావితరాలకు వరం
- పంచాయతీ అభివృద్ధి అధికారిణి ఆర్. లక్ష్మి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనపల్లి పంచాయతీ పరిధిలోని స్వర్ణ గ్రామ సచివాలయం వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మొక్కలు నాటారు. పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఆర్. లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామసభను కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి వ్యక్తి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి సంరక్షించాలని, అప్పుడే పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెసా ఉపాధ్యక్షుడు కర్రయ్య, వీఆర్వో తగ్గి రామారావు, వెటర్నరీ అసిస్టెంట్ సత్యనారాయణ, వెల్ఫేర్ అసిస్టెంట్ కళ్యాణి, ఉపాధి హామీ పథకం వీఆర్పీలు, సీఆర్పీ బాలరాజు, సచివాలయ ఏఎన్ఎం పోలమ్మ, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం హామీల అమలులో విఫలం చిన్న శ్రీను



**భీమిలి, పెన్ పవర్, జూన్ 5 :** 2024 ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విజయనగ రం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వ యకర్త మజ్జి శ్రీనివాసరావు విమర్శించారు.
వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన 'వెన్నుపో టుకు రెండేళ్లు' కార్యక్రమంలో భాగంగా శుక్రవా రం ఆనందపురం మండలంలో పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. ఈ సందర్భం గా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించి, కూటమి ప్రభుత్వం విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో ప్రతులను ప్రతీకాత్మకంగా దహనం చేశారు.
ఈ సందర్భంగా మాట్లాడిన చిన్న శ్రీను, ప్రభు త్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఎన్నికల హామీల అమలులో పురోగతి కనిపిం చడం లేదని ఆరోపించారు. సంక్షేమ పథకాలలో కోతలు, నిరుద్యోగ సమస్య, రైతులు, మహిళ లు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.
ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రభుత్వం వివిధ రాజకీయ కార్యక్రమాలు నిర్వహిస్తోందని, అయితే ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనిస్తు న్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కా రం కోసం వైఎస్సార్సీపీ పోరాటం కొనసాగుతుం దని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు తైనాల విజయకుమార్, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ తదితరులు ప్రసంగించారు.
భీమిలి నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతి నిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవ మనుగడకు మొక్కలు ఎంతో అవసరం..!

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన అటవీ రేంజ్ అధికారి వెంకటరావు..



**సీలేరు,పెన్ పవర్,జూన్ 5.**ప్రపంచ పర్యావరణ దినో త్సవం సందర్భంగా జీకేవీధి మండలం సీలేరులో స్థానిక అటవీశాఖ రేంజ్ అధికారి ఎస్. వెంకటరావు ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలను నాటే కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ఫిల్లర్ హౌస్ వద్ద జామ, పనస, ఉసిరి తదితర మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి వెంకటరావు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అలాగే స్థానిక జూనియర్ కాలేజీ ఆవర ణలో కూడా ప్రంవచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రిన్స్ పాల్ వి. శంకరరావు ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. స్థానిక జెన్కో ఎస్ఈ కార్యాలయం, ఈఈ కార్యాలయం వద్ద కూడా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్కో పంప్డ్ స్టోరేజీ ఎస్ఈ సీతారామ్, ఈఈ లు రాజేంద్రప్రసాద్, టి అప్పలనాయుడు, ఏడీఈ జైపాల్, డీఆర్ఓ ఎం.రమణమ్మ,
ఫారెస్ట్ సెక్షన్ అధికారి సతీష్, కూటమి నాయకులు సీహెచ్ రాము, గోవింద్, డీసీసీ కార్యదర్శి కారే శ్రీనివాస్ తదితర్లు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించి యువత ఉన్నత స్థాయికి చేరుకోవాలి



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 5 :** సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న కింజరాపు ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) సీజన్--1 క్రికెట్ టోర్నమెంట్‌ను మంత్రి అచ్చన్న తనయుడు కింజరాపు కృష్ణమోహన్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన ఆటగాళ్లను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి క్రికెట్ ఆడి క్రీడాస్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. క్రీడల పరంగా యువతకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. టోర్నమెంట్ నిర్వాహకులు ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్రీడాభిమానులు, యువకులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షిణకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు



- ప్రదక్షిణ మార్గాల మరమ్మతులపై క్షేత్రస్థాయి పరిశీలన
- భక్తులకు అసౌకర్యం లేకుండా చర్యలు: ఈవో జల్లేపల్లి
- 50 రోజుల్లో మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలని ఆదేశాలు

**సింహాచలం, పెన్ పవర్, జూన్ 5 :** ప్రతిష్టాత్మకమైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి గిరి ప్రదక్షిణ ఈ ఏడాది జూలై 28, 29 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో లక్షలాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన యంత్రాంగం విస్తృత ఏర్పాట్లకు శ్రీకారం చుట్టింది. గిరి ప్రదక్షిణ మార్గంలో ఉన్న సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టేందుకు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జల్లేపల్లి వెంకట్రావు శుక్రవారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఈఈ బండారు రాంబాబు, డిప్యూటీ ఇంజనీర్ ఇన్‌చార్జ్ రామరాజు, ఇతర అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు. సీతమ్మధార, మురళీనగర్, మాధవధార, ఎన్ఎస్‌టీఎల్ గేట్, సుసర్ల కాలనీ, ఇందిరానగర్ ప్రాంతాల్లోని గిరి ప్రదక్షిణ మార్గాలను పరిశీలించారు. పలుచోట్ల అభివృద్ధి పనుల కోసం తవ్విన రహదారులు పూర్తికాకపోవడం, రోడ్లపై రాళ్లు తేలి ఉండటం వల్ల భక్తులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అధికారులు గుర్తించారు. ఈ లోపాలను వెంటనే సరిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని ఈవో సంబంధిత అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపడుతున్నామని జల్లేపల్లి వెంకట్రావు తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా సేకరించిన నివేదికను అవసరమైన ప్రతిపాదనలతో జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్‌కు తక్షణమే సమర్పిస్తామని వెల్లడించారు. జిల్లా రెవెన్యూ శాఖ, జీవీఎంసీ, విద్యుత్ శాఖ, దేవస్థాన యంత్రాంగం సమన్వయంతో పనిచేసి గిరి ప్రదక్షిణ మార్గాల్లో రహదారులు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలను మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. గిరి ప్రదక్షిణకు కేవలం 50 రోజులు మాత్రమే సమయం మిగిలి ఉన్నందున అన్ని పనులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు ఈవో తెలిపారు. లక్షలాది మంది భక్తులు పాల్గొనే ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.

# రూ.49 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజల భద్రత, మౌలిక వసతుల అభివృద్ధికి మరో అడుగు**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జూన్ 5 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 91వ వార్డు రామకృష్ణ నగర్, గోపాలపట్నంలో శనివారం రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు సుమారు రూ.49 లక్షల నిధులతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి శంకుస్థాపన చేశారు. రామకృష్ణనగర్ ప్రాంతంలో వర్షాకాల సమయంలో నేలచరియలు, మట్టి జారిపడటం వంటి సమస్యలను నివారించేందుకు ఈ రిటైనింగ్ వాల్ నిర్మాణం ఎంతో ఉపయోగపడనుంది. దీని ద్వారా స్థానిక ప్రజల ఆస్తులు, ఇళ్లు మరియు రహదారులకు రక్షణ కల్పించడంతో పాటు ప్రాంతంలో మౌలిక వసతులు మరింత బలోపేతం కానున్నాయి. ప్రజల అవసరాలను గుర్తిస్తూ ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నారని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నారీపిన్ని సత్తిరాజు, నరవ అనూష, సెక్రటరీ పట్నాల అరుణ్ కుమార్, కొల్లి అప్పారావు, ఏఈ శేఖర్, అలాజింగి శ్రీను, కొండల్ రావు, మురళి, కనకమహాలక్ష్మి, గౌతమి, లక్ష్మీ రేవతి తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు హాజరై అభివృద్ధి పనులకు మద్దతు తెలిపారు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో రామకృష్ణ నగర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరారు. ఈ నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రాంత ప్రజలకు భద్రతతో పాటు మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయి.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి







- జియో, ఏపీ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం
- ఉపాధ్యాయులు, విద్యార్థులతో మొక్కల నాటడం
- గ్రీన్ స్కూల్, గ్రీన్ కాలేజ్, గ్రీన్ హోం పురస్కారాలు

**శృంగవరపుకోట, పెన్ పవర్, జూన్ 5 :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో), ఏపీ గ్రీన్ కోర్ (ఏపీజీసీ) మరియు భారతీయ జనతా పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో శృంగవరపుకోటలో పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు చెట్ల పెంపకం అత్యంత అవసరమని వక్తలు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో యస్.కోట, వేపాడ మండలాలకు చెందిన 110 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "వృక్షో రక్షతి రక్షితః", "చెట్లు పెంచుదాం -- పర్యావరణాన్ని రక్షిద్దాం" అంటూ నినాదాలు చేస్తూ బాదం మొక్కలను నాటారు.

జియో వ్యవస్థాపకుడు బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో విశేష కృషి చేస్తున్న పాఠశాలలు, కళాశాలలు, గృహిణులను ప్రోత్సహించేందుకు జియో సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా "జియో గ్రీన్ స్కూల్", "జియో గ్రీన్ కాలేజ్", "జియో గ్రీన్ హోం" పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు.

అనంతరం స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో జియో స్వచ్ఛంద సంస్థ, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్, బీజేపీ నియోజకవర్గ నాయకుడు సి.హెచ్.ఆర్.కె. ప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమాల్లో మండల విద్యాశాఖాధికారులు జి. జగదీశ్వరరావు, పి.జి. లక్ష్మి, ఓటరు అక్షరాస్యతా వేదిక వ్యవస్థాపకుడు దొడ్డి సూర్యారావు, డాక్టర్ చిప్పాడ శేషగిరిరావు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు డి. దాశరధి, డి. సూర్యారావు, మండల అధ్యక్షుడు ఎం. శ్రీను, ఉపాధ్యక్షుడు ఎల్. సాంబమూర్తి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కె.ఎల్. రామకోటి, కళాశాల ప్రిన్సిపాల్ ఎం. భాస్కరరావు, బి. హృషీకేశ్, బి. లాస్యశ్రీ, పీఆర్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగల మీద విరిగిపడ్డ కొమ్మలు - తప్పిన పెను ప్రమాదం

- సమాచారం అందిన వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ.
- విద్యుత్ అంతరాయం లేకుండా యథావిధిగా విద్యుత్ పునరుద్ధరణ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 05.** మండల పరిధిలో గల సుజనకోట పంచాయతీ, కొత్త సుజనకోట గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సమీపంలో హఠాత్తుగా పనస చెట్టు కొమ్మలు విరిగి విద్యుత్ ఎల్టీ వైర్లు మీద పడటంతో వైర్లు తెగి క్రింద పడ్డాయి. వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం హఠాత్తుగా పనసచెట్టు యొక్క కొమ్మలు విద్యుత్ వైర్లు మీద పడటం, భారీ శబ్దాలు రావడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఎటువంటి గాలి వాన లేకుండా ఒక్కసారిగా పనస చెట్టు కొమ్మలు విరిగిపడడం విశేషం. దీంతో కొంతసేపు విద్యుత్ సౌకర్యానికి అంతరాయం ఏర్పడింది. జరిగిన సంఘటనను విద్యుత్ శాఖ లైన్మెన్ సిహెచ్ బాలన్నకు గ్రామస్తులు సమాచారం అందించటంతో ఆయన హుటాహుటిన తమ సిబ్బందితో గ్రామంలో వెళ్లి చెట్ల కొమ్మలను తొలగించి, తెగిపడిన విద్యుత్ తీగలను సరిచేసి విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా చేశారు. ఆ సమయంలో ఎవరు లేకపోవటంతో పెద్ద ప్రమాదమే తప్పిందని గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ పునరుద్దారణకు తక్షణమే విద్యుత్ శాఖ తీసుకున్న చొరవపట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.....

తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ.....



**నాతవరం పెన్ పవర్ జూన్ (05):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన నాపవరంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బూత్ కన్వీనర్లు,టిడిపి నాయకులతో నిర్వహించిన పార్టీ సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు.

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించి,వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని,ప్రజల సహకారంతో మరింత ముందుకు సాగుతుందని కరక సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,మాజీ ఎంపీపీ లు పారుపల్లి కొండబాబు,నేతల విజయ్ కుమార్, గన్నవరం పిఎసిఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు, నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం, మండల తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి,మండల టిడిపి బిసి సెల్ అధ్యక్షులు వెంకట రమణ, గ్రామ టిడిపి మాజీ అధ్యక్షులు శెట్టి నానాజీ, మండల సోషల్ మీడియా కన్వీనర్ శెట్టి గోపి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీ ఫుడ్ ఎగుమతులకు ఎయిర్ కార్గో పూర్తి సహకారం




రవాణా ఛార్జీల సరళీకరణకు చర్యలు : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 05 :** దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సముద్ర ఆహార ఉత్పత్తులను వేగంగా, నాణ్యతతో చేరవేయడంలో ఎయిర్ కార్గో కీలక పాత్ర పోషిస్తోందని, సీ ఫుడ్ ఎగుమతులకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. విశాఖపట్నం లోని నోవాటెల్ హోటల్‌లో శు క్రవారం నిర్వహిం చిన సీ ఫుడ్ ఎగుమతులపై జాతీయ సదస్సు లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సముద్ర ఆహార ఉత్పత్తుల రవాణాకు అవస రమైన మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఎయిర్ కార్గో ద్వారా ఉత్పత్తులు సరైన సమయంలో గమ్యస్థానాలకు చేరుకునేలా వ్యవస్థ సిద్ధంగా ఉందన్నారు. రవాణా ఖర్చులను తగ్గించేందు కు, ఛార్జీలను మరింత సరళీకరించేందుకు ప్రయ త్నాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం దేశంలోనే సీ ఫుడ్ ఎగుమ తుల్లో అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్న రామ్మోహన్ నాయుడు, దీనికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గతంలో చేపట్టిన దూరదృష్టి ప్రణాళికలే పునాది అని అన్నారు. మత్స్య పరిశ్రమ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మాత్ర మే కాకుండా వేలాది కుటుంబాల జీవనాధారం గా మారిందని పేర్కొన్నారు. భోగాపురం అంత ర్జాతీయ విమానాశ్రయాన్ని సీ ఫుడ్ ఎగుమతు లకు కీలక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. "వన్ ఎయిర్‌పోర్ట్ – – వన్ ప్రొడక్ట్" భావనతో భోగాపురంలో సీ ఫుడ్ ఎగుమతి నెట్‌వర్క్‌ను విస్తరించే దిశగా చర్యలు తీసుకుం టామని చెప్పారు. ప్రయాణికుల రవాణాతో పాటు కార్గో రవాణాకు కూడా కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. 2014 నుంచి దేశవ్యాప్తంగా 90కి పైగా విమా నాశ్రయాలు అభివృద్ధి చెందాయని, 2047 నాటికి వాటి సంఖ్యను 350కు పెంచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. సీ ఫుడ్ ఉత్పత్తుల నాణ్యతను కాపాడుతూ వేగంగా మార్కెట్లకు చేరవేయాలంటే ఎయిర్ కార్గో సేవల వినియోగం పెరగాలని సూచించారు. జాతీయ రహదారులు, పోర్టులు, విమానాశ్రయాలను అనుసంధానించే మల్టీ మోడల్ కనెక్టివిటీ ద్వారా ఎగుమతిదారులు మరింత లాభదాయ కంగా వ్యాపారం నిర్వహించవచ్చని పేర్కొన్నా రు. పీఎం గతి శక్తి కార్యక్రమంలో భాగంగా భోగాపురం, నవీ ముంబై, నోయిడా సహా పలు విమానాశ్రయాల్లో ఆధునిక కార్గో టెర్మినల్స్ అభివృద్ధి చేస్తున్నామని, ఇందులో సీ ఫుడ్ రవాణాకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రాజీవ్ రంజన్, చిరాగ్ పాశ్వాన్, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ బీద మస్తాన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఎయిర్‌పోర్టు కొనసాగింపుపై వాసుపల్లి డిమాండ్

బీచ్ రోడ్డులో బార్ల ఏర్పాట్ల ప్రయత్నాలపై మండిపాటు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 5:** మహానగరానికి ఆయువుపట్టుగా ఉన్న విశాఖ విమానాశ్రయాన్ని ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆసిల్మెట్ట లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీ డియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విశాఖ విమానాశ్రయాన్ని భోగాపురానికి తరలిం చడం వల్ల నగర అభివృద్ధికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. విశాఖ వంటి అభివృద్ధి చెందిన నగరానికి 56 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయం ఉండటం ప్రపంచంలో ఎక్కడా కనిపించని పరిస్థితి అని ఆయన వ్యా ఖ్యానించారు. భోగాపురం విమానాశ్రయం ద్వారా విజయనగరం జిల్లా అభివృద్ధి చెందడం స్వాగతించదగ్గ విషయమే అయినప్పటికీ, దాని కోసం విశాఖ ప్రయోజనాలను త్యాగం చేయడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం విశాఖ విమా నాశ్రయంలో పనిచేస్తున్న ఉద్యోగులు అదే వేతనంతో ప్రతిరోజూ అంత దూరం ప్రయాణిం చడం కష్టసాధ్యమని, వారికి రవాణా భత్యం లేదా నివాస సదుపాయాలు కల్పించకుండా ఉద్యోగాలు కొనసాగించడం ఇబ్బందికరమని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో విశాఖ కీలక కేంద్రంగా ఎదుగుతున్న నేపథ్యంలో అవయవ మార్పిడి వంటి అత్యవసర సేవలకు విమానా శ్రయం నగరానికి సమీపంలో ఉండటం అవసర మని ఆయన అభిప్రాయపడ్డారు. విమానాశ్ర యం తరలింపుపై స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి, విశాఖ ప్రయోజనాలను కాపాడాలని ఆయన కోరారు. ఈ విషయంలో చర్యలు తీసు కోకపోతే చరిత్ర ఎదుట సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే విశాఖ బీచ్ రోడ్డులో బార్లకు లైసెన్సులు మంజూరు చేసే ప్రయత్నాలపై కూడా వాసుపల్లి తీవ్ర అభ్యంత రం వ్యక్తం చేశారు. ప్రశాంత వాతావరణానికి పేరుగాంచిన బీచ్ ప్రాంతాన్ని మద్యం సంస్కృ తికి కేంద్రంగా మార్చే చర్యలను ప్రజలు అంగీక రించరని అన్నారు. యువత భవిష్యత్తు, మహి ళల భద్రత, కుటుంబాల సంక్షేమం కంటే ఆదా య వనరులపైనే ప్రభుత్వం దృష్టి సారిస్తోందని ఆరోపించారు. విశాఖ బీచ్ ప్రాంతంలో బార్ సంస్కృతిని ప్రోత్సహించే నిర్ణయాలను ప్రభు త్వం విరమించుకోవాలని, లేకపోతే ప్రజా వ్యతి రేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్, డేవిడ్ రాజు, అబ్బిరెడ్డి ఆదివిష్ణు, సనపల రవీంద్ర, దస్మంతుల చిన్ని, వాసుపల్లి బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముంచంగిపుట్టు నూతన తహసిల్దార్ గా త్రినాథ్ నాయుడు



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 05.** ముంచంగిపుట్టు మండల నూతన తహసీల్దార్ గా వంజంగి త్రినాథ నాయుడు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఎటువంటి రెవిన్యూ పరమైన సమస్యలు తలెత్తకుండా నిత్యం మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తానని అన్నారు. ముంచంగిపుట్టులో తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న భాస్కర్ అప్పారావు అనకాపల్లి జిల్లా కశింకోట మండలంలో బదిలీ కాగా, పెదబయలు మండలంలో తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న త్రినాధ నాయుడు బదిలీపై ముంచంగిపుట్టు మండలానికి వచ్చారు. శు క్రవారం తహసిల్దార్ గా పదవి బాధ్యతలు స్వీకరించినట్లు త్రినాధ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై గోదాం ఇన్చార్జి వీ రవికుమార్, ఆర్ ఐ కె భాస్కర్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

- పర్యవరణాన్ని కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉంది.
- జి/198 బెటాలియన్ సిఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ పి కె దాస్.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 05.** ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామనీ, పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి పౌరుడిపై ముఖ్యంగా యువతపై ఉందని జి/198 బెటాలియన్ సిఆర్పీఎఫ్ కంపెనీ కమాండర్ ఇన్స్పెక్టర్ పి కె దాస్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. జీ/198 బెటాలియన్ సిఆర్పీఎఫ్ కమాండెంట్ రామ్ పలట్ ఆదేశాల మేరకు ప్రపంచ 53వ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ స్టేషన్ చుట్టు పక్కల మొక్కలు నాటడం జరిగిందన్నారు. మొక్కలు నాటండి ప్రకృతిని కాపాడండనీ, ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ బాధ్యత అని ఆయన అన్నారు. మొక్కలు పెంచడమే కాక ప్లాస్టిక్ ను నివారించాలని, నీటిని ఆదా చేసి ప్రకృతిని సంరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నాని, సిఆర్పీఎఫ్ బలగాలు, ఏపీఎస్పి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ద

# ఓటర్ లిస్ట్ పై అధ్యయనం చేయాలి...

- మాజీ ముఖ్యమంత్రి డీఎస్సీలో అక్రమాలు జరిగేయని అనడం తగదు....
- తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరెక్ట్ సత్యనారాయణ....



**నాతవరం పెన్ పవర్ ( జూన్ 05):** బూత్ కన్వీనర్లు,యూనిట్ ఇన్చార్జిలు, స్థానిక టిడిపి నాయకులు ఓటర్ లిస్టు పై అధ్యయనం చేసి మరణించిన వారి ఓట్లు తొలగింపు,అర్హులైన వారు ఓట్లు చేర్పులు తదితర పనులను చేయాలని తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరెక్ట్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నాతవరంలో గల టిడిపి కార్యాలయంలో బూత్ కన్వీనర్లకు,టిడిపి నాయకులకు మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ జూన్ 15 నుంచి జూలై 14 వరకు బిఎల్వోలు ఇంటింటికి వస్తారని,టిడిపి నాయకులు, కార్యకర్తలు తమ ఓట్లను మ్యాపింగ్ చేసుకొని ఓటర్ లిస్ట్ లో ఓట్లు ఉండేటట్టు చేసుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో నాతవరం మండలంలో అయ్యన్న సారధ్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసామని తెలిపారు. అలాగే స్పీకర్ అయ్యన పాత్రుడు ఈ నెల 12న చిన గొలుగొండపేట గ్రామంలో కూటమీ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లు ఉత్సవాల్లో పాల్గొనేందుకు రానున్నారని,అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. త్వరలో స్థానిక ఎన్నికలు రానున్నాయని టిడిపి నాయకులు కలిసికట్టుగా పనిచేస్తే అత్యధిక స్థానాల్లో గెలుపు ఖాయమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ డీఎస్సీలో అక్రమాలు జరిగేయని పేర్కొనడం తగదన్నారు. పాదయాత్రలో జగన్ మెగా డీఎస్సీ తీస్తానని హామీ ఇచ్చారని,కానీ ఒక టీచర్ పోస్టు కూడా తీయలేదని,నేడు కూటమి ప్రభుత్వం వేలాది ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తే విమర్శించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,మాజీ ఎంపీపీ లు పారుపల్లి కొండబాబు,నేతల విజయ్ కుమార్, గన్నవరం పిఎసిఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు, నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం, మండల తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి,మండల టిడిపి బిసి సెల్ అధ్యక్షులు వెంకట రమణ, గ్రామ టిడిపి మాజీ అధ్యక్షులు శెట్టి నానాజీ, మండల సోషల్ మీడియా కన్వీనర్ శెట్టి గోపి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నెరవేర్చలేని హామీలిచ్చి మోసం చేస్తేనే వైసీపీ నాయకులకు ప్రజలు బుద్ధిచెప్పారు.

టీడీపీ మండల కార్యదర్శి దొరబాబు.



**కొయ్యూరు,పెన్ పవర్ జూన్ 5 :** ఐదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలేమి నెరవేర్చాకనే ప్రజలు బుద్ధిచెప్పి కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని అలాంటి మీరు రెండేళ్ల టీడీపీ కూటమి పాలననీ విమర్శ చేయటం సిగ్గుచేటని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, పలువురు నాయకులు ఆరోపించారు. ఈ మేరకు కొయ్యూరు లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీ పార్టీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ఇప్పటికే ప్రజల మన్నన పొందించిన నేపథ్యంలో మీ గొడ్డలి పార్టీ 2019 ఎన్నికల్లో ఎన్ని దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారో .. గుర్తేరిగే ముమ్మలి పక్కన పెట్టారనే సంగతి తెలిసిందే. మీరిచ్చిన హామీల్లో మెగా డీఎస్పీ అన్నారు, మద్యపానం నిషేధం చేసిన తర్వాత ఓట్లు అడుగుతామని, ప్రతి ఏడాది జాబ్ క్యాలండర్, ఇద్దరి పిల్లలకు అమ్మవడి ఇలా ఎన్నో చెప్పే అధికారంలోకి వచ్చి నెరవేర్చలేకేనే పక్కన పెట్టినా బుద్ధిరాలేదని టీడీపీ నాయకులు విమర్శించారు. వైసీపీ పార్టీనీ ప్రజలు నమ్మే స్థితిలో లేరనీ టీడీపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కొయ్యూరు మండల యూనిట్ ఇంచార్జి లు లింగేటి శంకర్, కూణనిశెట్టి చంద్రరావు, బేతాళ అప్పారావు,సుంకరి బాలకృష్ణ, కోర్రూ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com